మగవాళ్ళు ఆఫీసులకి, పిలలు స్కూళ్ళకు వెళ్ళగానే ఆ వీధి లోని ఆడవాళ్ళందరూ సూర్యకాంతమ్మ గారింట్లో సమావేశ మవుతారు ప్రతిరోజూ.

"ఏమండీ కాంతంగారూ మీ ఇంట్లో చేరిన ప్రతి పనిమనిషినీ, అది చేసే దొంగ తనం కనిపెట్టి చీవాట్లేసి మానిపించేస్తు న్నారుకదా, అది ఎలా సాధ్యమౌతుం దండీ మీకు? అలా రెడ్ హేండెడ్‌గా పట్టు కోటం మీకే చాతనవును సుమండీ" ప్రభా వతిగారు అన్నారు

"అవునండీ.... నిజమే....మా ఇంట్లో ఎన్నో స్పూన్‌లు పోయినయి. మొన్నటికి మొన్న పిలాడికి వగ్గు పెట్టే వెండిగిన్నె పోయింది. అవన్నీ మా పనిమనిషి ముత్యాలే ఎత్తుకెళుతుందని తెలుసు. అది గాక, ఇంక మా ఇంటికెవరూ రారు. దాన్ని నిలదీసి అడిగితే ఇంతెత్తున లేస్తుంది. ఎత్తుకెళ్తున్నప్పుడు చూసి చెప్పుచ్చుకుని కొట్టండి అంటుంది. పని మాత్రం ఒళ్ళు దాచుకోకుండా చేస్తుంది. అందుకే దాన్ని మానిపించలేకపోతు న్నాను. కాని, దాన్ని ఎలా కావలా కాయాలో తెలియటంలేదు. ఆ పని మీ వల్లనే అవుతుంది సుమండీ...." రమ ణమ్మగారు కూడా పొగిడేసరికి ఉబ్బి తబ్బిబ్బైపోయారు కాంతంగారు. అప్పటి కప్పుడు పది పౌన్లు బరువు పెరిగిపోయుం టుందావిడ.

"పాపం....అందర్నీ అలా అనుకో కూడదండీ.పనివాళ్ళల్లోనూ నిజాయితీ పరులుంటారు. ప్రస్తుతం మీ ఇంట్లో చేస్తున్న రత్తాలు మంచి మనిషి లాగునే వుంది" వరలక్ష్మిగారి మాటలకు, కాద న్నట్లు తల అడ్డంగా వూపింది కాంతమ్మ గారు. "ఎన్నటికీ అలాంటి వాళ్ళుండరు ఆ జాతి బుద్ధులే అంతండీ....పైగా, దీనిది గంపెడు సంసారం. ఎక్కడేం దొరుకు

చెన్ను సుశీలా రామం

తుందా అన్నట్లుగా....ఆబగా చూస్తుం టుంది. నేను వెయ్యి కళ్ళతో కనిపెడు తుంటాను గనుక సరిపోతుంది. నాల్గు రోజుల్లో మా రత్తాలు బండారం బైట పెట్టేస్తాను చూడండి.... అప్పుడు మీరే ఒప్పుకుంటారు....పని వాళ్ళ బుద్ధులన్నీ ఒకటేనని...." ఛాలెంజి చేసింది

ఓరోజు ప్రక్కవూళ్లో వున్న బంధువు లింటికి వెళ్ళాల్సివచ్చింది కాంతమ్మగారు. ఇంటిపనే గాకుండా, తమ ఇంట్లో పెంచు తున్న కోళ్ళపనికూడా, రత్తాలుకి అప్ప గించి వెళ్ళిందావిడ ఆ మధ్యాహ్నం ఒకా విడ వచ్చి అరడజను కోడిగుడ్లు కావాలని అడిగింది. మొదట రత్తాలు ఒప్పుకోలేదు.



చురకలు :

సర్వాంతర్యాములు

సినీ స్టార్ల బొమ్మలు యింకా నయం
కరెన్సీ నోట్లమీదలేదు వేయడం

అలిశెట్టి ప్రభాకర్

కాని, ఆ వచ్చినావిడ మీ అమ్మగారికిగాని, మరెవ్వరికిగాని తెలియనీయనని ధైర్యం చెప్పాక, పిల్లలుగలదానివి ఏ ఖర్చుకైనా వుంటుందని ఆశ చూపించి, బలవంతం చేశాక, అరడజను గుడ్లుఅమ్మి ఆ డబ్బు తీసుకుంది రత్తాలు.

ఆ సాయంత్రానికే ఇంటికి తిరిగి వచ్చే సింది కాంతమ్మగారు. ఇంక తను వెళ్తా నంటూ. వాళ్ళమ్మగారికిచెప్పి, ఇంటికి బయల్దేరింది రత్తాలు. పెరటిగుమ్మం దాటు తూంటగా ఏదో గుర్తుకొచ్చి, చటుక్కున వెక్కి తిరిగొచ్చి "మరిసిపోయానమ్మ గోరూ.... మద్దేన్నం ఆ యమ్మ ఎవురో వొచ్చి,అరడజను గుడ్లు వొట్టుకెల్లిందండీ. ఇయిగోండి పైసాలు...." అంటూ పైట చెంగున ముడేసిన డబ్బులు విప్పి, కాంతమ్మచేతిలో పెట్టి వెళ్ళిపోయింది.

ఛళ్ళున వీపున చరిచినట్లుంది కాంతమ్మ గారికి. ఆశ్చర్యంతో నోటమాట పెగల్లేదు. గుడ్లు కొనమని మనిషిని పురమాయించి, నాటకమాడించింది ఆవిడే. తమకున్న ఇరవై కోళ్ళలో, పది కోళ్ళకుపైగానే గుడ్లు పెడుతున్నవి. డబ్బుకి కక్కుర్తిపడి అందులో అరడజను అమ్ముకుని, ఆ రోజు కోళ్ళు అన్ని గుడ్లే పెట్టినవని, రత్తాలు అబద్ధం చెబుతుందనుకుంది. మర్నాడు మహిళా మండలిలో రత్తాలును, గుడ్లు కొన్నావిడను నిలబెట్టి, రత్తాలు బండారం బైటపెట్టి, తను మరో సారి అందరి పొగడ్తలూ అందుకుందామను కుంది. తన అంచనా, పథకం, తారుమారు కావటంతో. అందర్నీ అనుమానించరా దని, పని వాళ్ళలోనూ నిజాయితీపరులుం టారని నమ్మింది. కూటికిలేని వారందరూ దొంగలేనన్న అభిప్రాయాన్ని ఆ క్షణం లోనే మార్చుకుంది సూర్యకాంతమ్మగారు. కూటికి పేదైనా కులానికి గొప్పదైన రత్తాలును మనసులోనే అభినందించు కున్నా.... మర్నాడు మహిళా మండలిలో తన గొప్పతనం ప్రదర్శించే అవకాశం జారిపోయినందుకు బాధగానే వుంది కాంతమ్మగారికి.